# One-Day Curriculum Development Workshop on Building Rural Resilience and Community Engagement

తేది:01.02.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం మరియు మహాత్మా గాంధి నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ స్వరాజ్య పరిపూర్ణత – సంఘం పాత్ర అనే అంశంపై ఒక్క రోజు కార్యశాల (వర్క్‌షాప్)ను నిర్వహించారు. వర్సిటీ సెనేట్ హాలులో వైస్–ఛాన్సలర్ ఆచార్య జి.లోకనాథరెడ్డి అధ్యక్షతన వర్సిటీ పీఠాధిపతులు, విభాగాధిపతులు, బివోఎస్ ఛైర్మన్‌లతో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ కాలుష్యం పతాక స్థాయికి చేరుకుని మన వాతావరణంలో విపరీతమైన మార్పులు సంభవించి జీవన సమతౌల్యాన్ని దెబ్బతీస్తోందన్నారు. దీన్ని నివారించేందుకు పర్యావరణ పరిరక్షణ అనే కార్యక్రమాన్ని విధిగా మన విద్యాత్మక ప్రణాళికలో చేర్చవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా మనిషికి వ్యక్తిగత పరిశుభ్రత, మంచినీరు, మురుగునీటి వ్యవస్థ (వాష్) విధానం ద్వారా చాలా వరకు వ్యాధులను నివారించే పద్ధతులను డిగ్రీ మరియు పిజి విద్యార్థులకు వారి వారి విద్యాత్మక ప్రణాళికలో కనీసం రెండు క్రెడిట్లు అయినా చదివేందుకు వీలు కల్పించాలన్నారు. వీటితో పాటు గ్రామీణ ప్రాంతాలు స్థిరమైన అభివృద్ధిని సాధించాలంటే ప్రజలందరికీ సమానమైన పని కల్పిస్తూ వారికి తగిన వేతనాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తే తద్వారా దేశ స్థూల జాతీయోత్పత్తిలో గ్రామీణ ప్రాంతాల పాత్ర కూడా మిళితమై వుటుందన్నారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ విద్యా మండలి కోఆర్డినేటర్ సిహెచ్ సాయి కిరణ్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాసకుమార్, నోడల్ ఆఫీసర్ డా.ఎస్.చిన్నరెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.




One-Day Curriculum Development Workshop on Building Rural Resilience and Community Engagement
DRAVIDIAN UNIVERSITY, KUPPAM
Mahatma Gandhi National Council of Rural Education


One-Day Curriculum Development Workshop on Building Rural Resilience and Community Engagement
Jointly Organised by
DRAVIDIAN UNIVERSITY, KUPPAM
&
Mahatma Gandhi National Council of Rural Education


One-Day Curriculum Development Workshop on Building Rural Resilience and Community Engagement
Jointly Organised by
DRAVIDIAN UNIVERSITY, KUPPAM
&
Mahatma Gandhi National Council of Rural Education